క్లుప్తంగా

అంతర్గత రోడ్ల నిర్మాణంతో అభివృద్ధి



సీసీరోడ్డుకు భూమిపూజ చేస్తున్న ఎంపీపీ

జూలపల్లి: గ్రామీణ ప్రాంతాలలో అంతర్గత రహదారుల నిర్మాణంతో పల్లెలు అభివృద్ధి పథంలో పయనిస్తాయని మండలాధ్యక్షురాలు కుసుకుంట్ల రమాదేవి అన్నారు. ఆదివారం మండలంలోని కాచాపూర్‌లో ఉపాధిహామీ నిధులతో నిర్మిస్తున్న సీసీరోడ్డుకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో మౌళిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందని వివరించారు.కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లయ్య, ఎంపీటీసీ, శ్రీలత, వైస్ ఎంపీపీ రమేశ్, గండు మల్లయ్య, కంది చొక్కారెడ్డి, మాజీ సర్పంచులు సంజీవ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు జెడ్పీ చైర్మన్ పరామర్శ



నివాళి అర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ పుట్ట మధు

కమాన్‌పూర్: మండలంలోని కమాన్‌పూర్‌కు చెందిన ఆకుతోట వరమ్మ, జూలపల్లికి చెందిన సాగర్ల రాజయ్య, రాజమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలను ఆదివారం జెడ్పీ చైర్మన్ పుట్ట మధు పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ రాసకొండ లక్ష్మీ, టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, సర్పంచ్ బొలపెల్లి శంకర్ గౌడ్, ఎంపీటీసీ కోలేటి చంద్రశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ క్రికెట్ టోర్నీ ప్రారంభం



టీ షర్టులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో సీఎం కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, జెడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు క్రీడాకారులకు క్రికెట్ కిట్లు, టీషర్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచు ఆడెపు శ్రీదేవి, పీఏసీఎస్ చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష, ఎంపీటీసీ సువర్ణ, కోఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడలు పట్టుదలను పెంచుతాయి

కాల్వశ్రీరాంపూర్: క్రీడలు పట్టుదలను, శారీరక ధృడత్వాన్ని పెంచుతాయని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి అన్నారు. మండలంలోని మడిపెల్లిలో ఆదివారం చత్రపతి యువసేన నేతృత్వంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి క్రీడాకారులుగా రాణించాలని ఆకాంక్షిస్తూ, యువత చేపట్టే సామాజిక కార్యక్రమాలకు తన వంతు ప్రొత్సాహాన్ని ఆకాంక్షను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, నల్ల ఫౌండేషన్ సభ్యులు, క్రీడాకారులు, నాయకులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు, గ్రామస్తులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగిరి మండలం చందనాపూర్ గ్రామస్తులు జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ చిత్రపటానికి ఆదివారం క్షీరాభిషేకం చేశారు. సింగరేణి ఓసీపీ విస్తరణలో భూములు కోల్పోయిన చందనపూర్, జల్లారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ విషయంలో 136 మంది విద్యార్థులుగా నమోదు కావడంతో, వారు చైర్మన్‌ను సంప్రదించారు. వారిని కూలీలుగా మార్చుటకు సహకరించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపి, ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శంకరయ్య, ఎంపీటీసీ సుకన్య, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ



ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే



ఎలిగేడు కోదండ రామాలయంలో హోమం చేస్తున్న భక్తులు

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెగడపల్లిలో ఆదివారం పంచముఖాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో జై హనుమాన్..జై శ్రీరామ్ నినాదాలు మారుమోగాయి. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, తీర్థ ప్రసాద వితరణ చేశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో వేద పండితులు, సర్పంచ్ సుజాత, ఎంపీటీసీ నిర్మల, ఉప సర్పంచ్ సుకేందర్ రెడ్డి, రెడ్డి సంఘం నా యకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోదండ రామాలయంలో చండీ హోమం

ఎలిగేడు: మండల కేంద్రంలోని శ్రీ సప్తప్రహరణ సంకీర్తన మహోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయంలో చండీ హోమంను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, యజ్ఞం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ మండిగ రేణుక, ఎంపీపీ స్రవంతి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి,పాల్గొన్నారు.

శ్రీమల్లికార్జునస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

జూలపల్లి: మండలంలోని పెద్దాపూర్‌లో శ్రీ మల్లికార్జున స్వామి ఉత్సవాల్లో భాగంగా హోమం,కలశ పూజ, యంత్ర పూజ, ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ హాజరై మొక్కులు చెల్లించుకుని, రూ.1.3 లక్షలు విరాళం అందించారు. అనంతరం ఆలయ పూజారులు స్వామి వారి ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కంకణాల భారతి జ్యోతిబసు, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

యువతరంతోనే రాజకీయాల్లో మార్పు

- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

సుల్తానాబాద్: యువతరంతోనే రాజకీయాల్లో మార్పు సాధ్యమవుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం జూనియర్ కళాశాల మైదానంలో క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం యువత కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, మైనార్టీలకు రుణాలు అందిస్తుందని అన్నారు. రుణాలు ఇవ్వడమే కాకుండా ప్రభుత్వ ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఖాళీలుగా ఉన్న ప్రభుత్వ సంస్థల ఖాళీలను భర్తీ చేస్తుందని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కాసర్ల అనంత రెడ్డి, ఎంపీపీ బాలాజీ రావు,మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత, ఏఎంసీ చైర్మన్ బుర్ర మౌనిక , మండల పార్టీ అధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్ రావు,వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత,క్రీడాకారులు పాల్గొన్నారు.

రైతులు ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి పెట్టాలి

జూలపల్లి: రైతులు అత్యధిక లాభాలను ఇచ్చే అయిల్ పామ్ తోటల పెంపకంపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సూచించారు. మండలంలోని వడ్కాపూర్‌లో ఉన్న తన సొంత వ్యవసాయ క్షేత్రంలో పామ్ ఆయిల్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ దేశ ప్రజల అవసరాలు తీర్చేందుకు పామాయిల్ విదేశాల నుంచి ప్రభుత్వం దిగుమతులు చేసుకుని లక్ష కోట్ల విదేశీ మారకద్రవ్యం కోల్పోతున్నామని చెప్పారు. అనంతరం ఆయిల్ పామ్ సాగు చేసిన రైతులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, సర్పంచ్ మాంకాళి తిరుపతి, వైస్ ఎంపీపీ రమేశ్, పెద్దపల్లి ఉద్యానవన శాఖ అధికారి జగన్ మోహన్‌రెడ్డి, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు రైతులు పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

సుల్తానాబాద్‌రూరల్: అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.19 లక్షలతో చేపట్టిన అంతర్గాత సీసీరోడ్ల నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం నియోజకవర్గానికి ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.12కోట్లు, ఎస్‌డీఎఫ్ కింద రూ. 15కోట్లు కేటాయించారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరగోని సుజాత, ఎంపీపీ బాలాజీరావు, ఎంపీటీసీ పులి అనూష, సింగిల్‌విండో చైర్మన్ సందీప్‌రావు, వైస్ చైర్మన్ దీకొండ శ్రీనివాస్, ఉపసర్పంచ్ మధు, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం



నూతన కార్యవర్గంతో యూత్ నాయకులు

సుల్తానాబాద్: బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మున్సిపల్ బీ ఆర్ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు వహీద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని శాస్త్రి నగర్ అభయాంజనేయ స్వామి ఆలయంలో యూత్ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ పరిధిలో ప్రతి వార్డును యూత్ కమిటీలు నియమిస్తామని బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ 11వ వార్డు యూత్ అధ్యక్షుడిగా ముత్యాల సురేందర్‌ను నియమించారు. ఉపాధ్యక్షులుగా నాగరాజు, కరుణాకర్ ప్రధాన కార్యదర్శిగా కన్నబోయిన రమేష్, కార్యదర్శిగా శ్రీనివాస్, సతీష్, చంద్ర మొగిలి తదితరులు ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కలవేని సతీష్ వార్డ్ కౌన్సిలర్ రేవల్లి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

మక్కాన్‌సింగ్‌ను కలిసిన ఆటోనగర్ వాసులు



ప్లాట్ల నక్షా చూపిస్తున్న కాలనీవాసులు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లి శివారులో ఆటోనగర్ వాసులకు కేటాయించిన ఇళ్ల స్థలాల పంపిణీలో అసలైన టెక్నికల్ కార్మికులకు అన్యాయం జరిగిందంటూ ఆదివారం రామగుండం మోటార్ టెక్నికల్ వర్క్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ ఠాకూర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆటోనగర్‌లో కేటాయించిన ప్లాట్ల నక్షాను మక్కాన్‌కు చూపిస్తూ జరిగిన అన్యాయంపై వివరించి అన్యాయం జరిగిందని మొరపెట్టుకున్నారు. దీనిపై స్పందించిన మక్కాన్ సంబంధిత అధికారులతో చర్చించి అర్హులందరికీ ఇంటి స్థలాలను ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆసిఫ్‌పాషా, మురళీకృష్ణ, అనిల్, జగదీష్, అఫ్రోజ్, హమీద్, బాజీ తదితరులున్నారు.

బడ్జెట్‌లో యువతకు పెద్దపీట వేయాలి

మంథని: నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు పెద్దపీట వేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు బూడిద తిరుపతి డిమాండ్ చేశబూరు. నీళ్లు, నిధులు నియామాకాల పేరుతో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ఎనిమిదేళ్లలో నిరుద్యోగులను పూర్తి పట్టించుకోలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం భూమిలిచ్చి త్యాగం చేసిన రైతుల బాగుకోసం ప్రభుత్వం మంథని నియోజకవర్గానికి ప్రత్యేక ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు.

డప్పు కళాకారులను ఆదుకోవాలి



డప్పులు పంపిణీ చేసిన సర్పంచ్ దంపతులు

ఎలిగేడు: కళలను, డప్పు కళాకారులను కాపాడుకుందామని శివపల్లి సర్పంచ్ దుగ్యాల శ్వేత అన్నారు. ఆదివారం డప్పు కళాకారులకు సర్పంచ్ శ్వేత ఆధ్వర్యంలో డప్పులు అందజేశారు. కళాకారులు డప్పులను కొడుతూ ఆట,పాటలతో సమాజాన్ని చైతన్యపరుస్తున్నారని, తెలంగాణ ఉద్యమంలో డప్పు కళాకారులు కీలక పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో డప్పు కళాకారులు, నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్ జన్మదినాన్ని పండుగలా జరుపుకోవాలి

యైటింక్లయిన్‌కాలనీ: సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పండుగల నిర్వహించుకోవాలని రామగుండం ఎమ్మెల్యే చందర్ అన్నారు. ఆదివారం యైటింకలయిన్‌కాలనీ 15వ డివిజన్‌లో ఈనెల 16న గోదావరిఖని పట్టణంలోని కోదండ రామాలయంలో విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సామూహిక వివాహలకు సంబందించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. పెళ్లి చేసుకునే జంటలు మరిన్ని వివరాలకు 9492650421, 9000966626 ఫోనో నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

సమాచారం

నేడు శోభాయాత్ర

పెద్దపల్లిరూరల్: కలెక్టరేట్ ఆవరణలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం పెద్దపల్లిలోని కమాన్ నుంచి ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు అర్చకులు రంగాచార్యులు, ఆలయ కమిటీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బొంకూరి శంకర్, రాజనరేందర్‌గౌడ్ తెలిపారు. భక్తులు శోభాయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

7న ఐసీఐసీఐ బ్యాంకు ఉద్యోగాలకు ఇంటర్వ్యూ

గోదావరిఖనిటౌన్:గోదావరిఖని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో ఈ నెల 7న ది టైమ్స్ ప్రో సహకారంతో శాశ్వత ప్రాతిపదికన ఐసీఐసీఐ బ్యాంకుల్లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. డిగ్రీ అర్హత ఉండి 50 శాతం మార్కులు కలిగి ఉండాలని,1997–2003 మధ్య జన్మించి 26 ఏళ్ల లోపు వయసు కలిగిన నిరుద్యోగులు ఉదయం 10:30 గంటలకు హాజరుకావాలని కోరారు. పూర్తి వివరాలకు 8106764653 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

8,9 తేదీల్లో మైనార్టీ రుణాల లబ్ధిదారులకు ఇంటర్వ్యూ

కోల్‌సిటీ: మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ బ్యాంక్ లింక్డ్ సబ్సిడీ రుణాల లబ్ధిదారుల ఎంపిక కోసం ఈ నెల 8, 9 వ తేదీల్లో ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ బి.సుమన్‌రావు తెలిపారు. గడువు తేదీ ముగిసే నాటికి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న 1267 మంది అభ్యర్థులకు, నగర పాలకసంస్థ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. కేటగిరీ–1లో 15 యూనిట్లు, కేటగిరీ–2లో 8 యూనిట్లు రామగుండం మండలానికి కేటాయించినట్లు తెలిపారు. అభ్యర్థులు తమ ధ్రువీకరణ పత్రాలతో ఆయా తేదీలలో హాజరు కావాలని కమిషనర్ కోరారు. పూర్తి వివరాలు తెలుసుకోవడానికి మెప్మా విభాగంలో సంప్రదించవచ్చని కమిషనర్ సూచించారు.

సెక్యూరిటీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి



సెక్యూరిటీ సిబ్బందితో రియాజ్

గోదావరిఖని: సింగరేణి ఆస్తుల పరిరక్షణలో అహర్నిశలు శ్రమిస్తున్న ప్రయివేట్ సెక్యూరిటీ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్అహ్మద్ డిమాండ్ చేశారు. ఆదివారం ప్రయివేట్ సెక్యూరిటీ గార్డుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రయివేట్ సెక్యూరిటీ గార్డుల వేతనాలు సకాలంలో ఖాతాలో జమ కావడం లేదని, ప్రతినెలా 10వ తేదీలోగా వచ్చేలా చూడాలన్నారు. సమావేశంలో నాయకులు శేఖర్, రాజలింగు, చందర్‌రావు, రాంచంద్రారెడ్డి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



1991-92 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని తిలక్‌నగర్ విశ్వం కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం పూర్వపు వెంకట్రావుపల్లె ప్రాథమిక ఉన్నత పాఠశాల 1991–1992 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. దాదాపు ముప్పై ఏళ్ల తర్వాత కలుసుకుని గత స్మృతులను నెమరేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అప్పటి హెచ్ఎం జానకిరాం, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కోరుకంటి చందర్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

యైటింక్లయిన్‌కాలనీ: తెలంగాణ ప్రజల అభివృద్ధి లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బస్తీబాటలో భాగంగా ఆదివారం రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 15వ డివిజన్‌లో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, డివిజన్ కార్పొరేటర్ శంకర్‌నాయక్‌తో కలసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డివిజన్ ఏరియాలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి విషయంలో పడుతున్న ఇబ్బందులు, చాలా కాలం నుంచి నివసిస్తున్న తమకు ఇళ్ల పట్టాలు ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరగా 2014కు ముందు నిర్మించుకున్న ఇళ్లకు ఇప్పటికే పట్టాలు ఇప్పించినట్లు పేర్కొన్నారు. త్వరలోనే తాగునీటి సమస్యతో పాటు మిగతా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. 15వ డివిజన్‌లో దాదాపు 90 శాతం పనులు పూర్తిచేశామన్నారు. 15వ డివిజన్‌లో 20 లక్షల పట్టణ ప్రగతి నిధులతో సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం పాలకుర్తిలో ఈనెల 12 నుంచి నిర్వహిస్తున్న చెన్నకేశవ స్వామి మహా కుంభాభిషేకం జాతర పోస్టర్ ఆవిష్కరించి స్వామివారి కల్యాణోత్సవానికి రూ.50 వేల రూపాయలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్లు శంకర్ నాయక్, బాదె అంజలీ దేవి, సాగంటి శంకర్, తాళ్ల అమృతమ్మ, బీఆర్ఎస్ నాయకులు మేడి సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న సన్నిధిలో మహిళలకు సౌకర్యాలు కల్పించాలి



మాట్లాడుతున్న బీఎస్పీ కన్వీనర్ పూరెల్ల స్వప్న

ఓదెల: మల్లికార్జునస్వామి దేవస్థానంలో మహిళలకు సౌకర్యాలు కల్పించాలని పెద్దపల్లి జిల్లా బీఎస్పీ కన్వీనర్ పూరెల్ల స్వప్న అన్నారు. ఆదివారం మల్లన్నను దర్శించుకుని మాట్లాడారు. ఆలయంలో మహిళలకు సరిపడే మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక బహిరంగ ప్రదేశాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. స్నానాలను ఆచరించి స్వామివారి దర్శనం కోసం వెళ్లే ముందు మహిళలకు బట్టలు మార్చుకునే గదులను ఏర్పాటు చేయలేదన్నారు. ఆలయం నుంచి ప్రభుత్వానికి అధికమొత్తంలో ఆదాయం వస్తున్నప్పటికీ సౌకర్యాలు కల్పించటంలో సంబంధిత శాఖ అధికారులు విఫలమయ్యారన్నారు. జాతరలో భక్తుల రద్దీ పెరిగిన స్థలాన్ని పెంచకపోవటంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మహిళ భక్తులకు సత్రాలను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో బీఎస్పీ జోనల్ కన్వీనర్ కుమ్మరి నవిత, నియోజకవర్గ కన్వీనర్లు కల్వల శోభ, మండల కన్వీనర్ ఆముదాల అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: తెలంగాణ సాధన కోసం ఉద్యమించిన ఉద్యమకారుల కోసం ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఉద్యమ కారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లిలోని అమరవీరుల స్థూపం వద్ద ఆదివారం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్యయాదవ్ కలిసి ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే సంక్షేమ బోర్డు ఏర్పాటుకు బిల్లును ప్రవేశపెట్టాలని కోరారు. మార్చి 12న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తలపెట్టిన సదస్సుకు తరలిరావాలని కోరారు. ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి వచ్చే ఎన్నికల్లో మరో ఉద్యమానికి సిద్ధమవుతామన్నారు. నాయకులు జ్యోతిరెడ్డి, సురేందర్‌రెడ్డి, గట్టయ్య, రాజేశ్, చంద్రకళ, ఈశ్వరమ్మ, సుధాకర్, నారాయణరెడ్డి, శంకర్, రాజయ్య, రాజిరెడ్డి, తిరుపతి, కొండయ్య. సాంబన్న, విజయ్, జంపయ్య తదితరులున్నారు.

సంక్షిప్త వార్తలు

సంత్ గురుదాస్ జయంతి వేడుకలు

గోదావరిఖని: సంత్ గురు రవిదాస్ జయంతి వేడుకలను ఆదివారం స్థానిక శివాజీనగర్‌లోని బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు సోమారపు సత్యనారాయణ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో నాయకులు దెబ్బట కమలాకర్, గుండబోయిన లక్ష్మణ్‌యాదవ్, సోమారపు లావణ్య, సుధీర్, రాజలింగు, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి డైరెక్టర్లకు సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణిలో నూతనంగా డైరెక్టర్లుగా పదవీ బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్ ఆఫ్ ఆఫరేషన్ ఎస్‌వీకే శ్రీనివాస్, డైరెక్టర్ ఆఫ్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ జి వెంకటేశ్వర్ రెడ్డి ఆదివారం రామగిరి మండలం సుందిళ్ల శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మార్కెట్ చైర్మన్ రాజలింగు, ఆలయ కమిటీ వారిని స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి రాజలింగు, సింగరేణి అధికారులు వీరారెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దే పీఎం కిసాన్‌సమ్మాన్ నిధి చెల్లింపు

పెద్దపల్లిరూరల్: పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పొందుతున్న రైతులు ఏ ఇబ్బంది లేకుండా ఇంటివద్దే సొమ్మును పొందే అవకాశాన్ని తపాల శాఖ కల్పిస్తోందని ఇన్‌చార్జి పోస్టల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తెలిపారు. కిసాన్ సమ్మాన్ నిధి లబ్ధిదారుల ఖాతాకు ఆధార్ సీడింగ్ జరగని కారణంగా డబ్బులు జమ కావడం లేదన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 16502 ఖాతాలున్నాయని పేర్కొన్నారు. అందులో పెద్దపల్లి జిల్లాలో 4800, జగిత్యాల జిల్లాలో 2652, సిరిసిల్ల జిల్లాలో 3800, కరీంనగర్ జిల్లాలో 5250 కిసాన్ సమ్మాన్ నిధి ఖాతాలు ఉన్నాయని వివరించారు. ఇప్పటికే ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు ఖాతా కలిగి, డబ్బులు జమకాని వారు ఆధార్ సీడింగ్ చేసుకోవాలని, ఖాతా లేని వారికోసం ఈ నెల 15 వరకు ప్రతి పోస్టాఫీసులో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ నియామకం

రామగిరి:ముత్తారం మండలం కేశనపల్లి గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీని బుధవారం నియమించారు. అధ్యక్షుడిగా పెగడ కుమార్, ఉపాధ్యక్షులుగా వైద్య రాజేందర్, కందుల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా బుర్ర రవి, కోశాధికారిగా సింగనవేన సమ్మయ్య, సంయుక్త కార్యదర్శిగా సాతిని లింగయ్య, బీసీ సెల్ అధ్యక్షుడిగా కళివాజ్జుల శ్రీనివాస్, కిసాన్ సెల్ అధ్యక్షుడిగా పాశం మొగిలి, ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కల్లేపల్లి భాస్కర్, మైనార్టీ సెల్ మండల వైస్ ప్రెసిడెంట్‌గా ఎండి షరీఫ్‌లను నియమించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, బియ్యాని శివకుమనర్ నాయకులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి స్పందన

మంథని: పట్టణంలోని సహాయ చారిటబుల్ ట్రస్టు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ముత్తారం మండలం సీతంపల్లికి చెందిన దివ్యాంగుడు మామిడి సంపత్‌కుమార్ రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచాడు. మంథని సామాజిక వైద్యశాలలో నూతనంగా ఏర్పాటు చేయబోయో రక్త నిధి కేంద్రంలో నిల్వల కోసం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆర్డీవో వీరబ్రహ్మాచారి డీఏవో తూము రవీందర్, ఆస్పత్రి సూపరింటెండెంట్ కంది శ్రీనివాస్‌రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటి జిల్లా కన్వీనర్ రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

నియామకం

మున్నూరు కాపుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శిగా శ్రీనివాస్

పెద్దపల్లిరూరల్: మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శిగా పెద్దపల్లి కి చెందిన తూముల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లాలో మున్నూరు కాపు లను సంఘటితం చేసేందుకు తన వంతుగా పాటుపడతానని శ్రీనివాస్ పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన వారందరికీ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.